నీటి ఎద్దడి నివారణపై దృష్టి సారించాలి

శామీర్‌పేట్, మే 5: నీటి ఎద్దడి నివారణపై అధికారులు, సిబ్బంది దృష్టి సారించాలని తుంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ అన్నారు. సోమవారం మున్సిపల్ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకుని నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంటి పన్నుల వసూలు, రాజీవ్ యువ వికాస్, కొత్త రేషన్ కార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అందుబాటులో ఉంటూ సమస్య పరిష్కారం కోసం పని చేయాలన్నారు.కార్యక్రమంలో మేనేజర్ శ్రవణ్ కుమార్, డీఈఈ సునీత, ఆర్ఐ భాస్కర్, రేణుక, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు పరిశీలన

మల్లాపూర్, మే 5 : మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని కాలనీలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ ప్రభుదాస్ అన్నారు. సోమవారం ఆయన డివిజన్ పరిధిలోని నవోదయనగర్ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత పాటించాలని సదర్ కాంట్రాక్టర్, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ లింగరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, కాలనీ అధ్యక్షుడు రాజ్ కుమార్, జయపాల్, లింగం, పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మేడ్చల్, మే 5: మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డుకు చెందిన భాస్కర్ రెడ్డికి సీఎం సహాయ నిధి నుంచి రూ.26వేలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కును సోమవారం మాజీ కౌన్సిలర్ కౌడె మహేశ్ భాస్కర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాకేష్ వంజరి, దండు శ్రీకాంత్, శ్రీధర్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

మల్కాజిగిరి, మే 5: విషం తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న విద్యార్థి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం... భవానీనగర్‌కు చెందిన మాయాసక్(18) చదువుకుంటున్నాడు. తరచూ ఫోన్లో మాట్లాడుతుండటంతో తల్లిదండ్రులు మందలించారు. దీంతో మాయాన్ మార్చి6న విషం తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. చికిత్స నిమిత్తం సికింద్రాబాద్‌లోని ఓ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ కార్డుల దరఖాస్తులను పరిశీలిస్తున్నాం

ఉప్పల్ మే 5 : రేషన్ కార్డుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని ఉప్పల్ ఏసీఎస్ఓ సంధ్య తెలిపారు. ఉప్పల్ ఏఎస్ఓ పరిధిలోని ఇప్పటికే 1,81,419 కార్డులు ఉన్నాయని చెప్పారు. కొత్తగా 20351 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఇప్పటికే 437 కార్డుల పరిశీలన పూర్తి చేశామన్నారు. 1279 కార్డులు ఎంక్వయిరీ పూర్తి చేశామని తెలిపారు. దశలవారీగా కార్డుల పరిశీలన జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి కార్డులు అందేలా చూస్తామని చెప్పారు. కార్డుల పరిశీలన కోసం సిబ్బంది సర్వే పూర్తి చేస్తున్నారని పేర్కొన్నారు.

సేంద్రియ పంటల వైపు రైతులు దృష్టి సారించాలి

శామీర్‌పేట్ మండలంలోని రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

- పంటల సాగుపై రైతులకు శాస్త్రవేత్తల అవగాహన
- ఎరువుల వాడాకాన్ని తగ్గించాలని సూచన

మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమం

మేడ్చల్ రూరల్/మేడ్చల్ కలెక్టరేట్/శామీర్ పేట్, మే 5: 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే పేరుతో ఆచార్య జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గ పరిధి మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్, శ్రీరంగవరం, కీసర మండలంలోని బోగారం, శామీర్‌పేట్ మండలంలోని అలియాబాద్, బొమ్మరాస్‌పేట్ గ్రామాల్లో సోమవారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు వ్యవసాయ సాగుపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తూ వరి సాగులో యూరియాను ఇష్టానుసారంగా వాడకుండా వ్యవసాయ అధికారుల సూచన మేరకు వాడాలని సూచించారు. పంటల్లో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని, విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో తీసుకున్న బిల్లులను పంట కాలం ముగిసి ధాన్యాన్ని అమ్మే వరకు జాగ్రత్త పరిచాలని సూచించారు. సేంద్రియ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని,ఉద్యాన పంటల్లో షెడ్ నెట్ సాగు చేపట్టి అధిగ దిసబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నర్సింలు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి శ్రీధర్, అగ్రికల్చర్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డా.కె. శ్రీనివాస్ కుమార్, శ్రీదేవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ సుదాంషు, సందీప్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ స్వామి, సెషిఫ్ ఎంటమాలజీ మానసారెడ్డి, రఘునాథ్‌రావు, శాస్త్రవేతలు బేబీ ఆకుల, లావణ్య, డైరెక్టర్ భిక్షపతి, ఏడీఏ వెంకట్రాంరెడ్డి, ఏవో అర్చన, రమేష్, మదన్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సుమిత, తేజస్విని, రవి యాదవ్, పీహెచ్‌డీ విద్యార్థి విక్రమ్, రైతులు కృష్ణారెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, సంజీవ రెడ్డి, రమేష్, బాలేష్, శ్రీకాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరసింహా రెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే లక్ష్యం:ఎమ్మెల్యే

అలియాబాద్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

శామీర్‌పేట్,మే5: రైతు సంక్షేమమే లక్ష్యంగా వ్యవసాయదారులసేవాసహకార సంఘం కృషిచేస్తుం దని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మండలంలోని వ్యవసాయదారుల సేవా సహకార సంఘం కార్యాలయం, అలియాబాద్ లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డితో కలిసి సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. రైతులు దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నర్సింలు యాదవ్, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్య, డైరెక్టర్లు భూమిరెడ్డి, నరేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, చంద్రకళ, భిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ అనిత లాలయ్య, మాజీ సర్పంచ్‌లు కుమార్ యాదవ్, కృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

'గురుకుల్ విద్యాలయాన్ని రక్షించండి'

ఇంటింటికి తిరిగి వేడుకుంటున్న విద్యార్థినులు

గురుకుల విద్యాలయ పరిరక్షణకు సహకరించాలని స్థానికులను కోరుతున్న విద్యార్థిని

ఘట్‌కేసర్,మే5: శిథిలావస్థకు చేరుకున్న మా గురుకుల విద్యాలయాన్ని అభివృద్ధి పరిచి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు సహకరించాలని కోరుతూ ఆ విద్యాలయ విద్యార్థినీవిద్యార్థులు ఇంటింటికీ తిరుతుగూ సోమవారం వేడుకుంటున్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో దశాబ్దాల క్రితం ప్రారంభించిన గురుకుల విద్యాలయాన్ని ప్రభుత్వ పట్టించుకోకపోవడంతో ఆదరణకు నోచుకోక శిథిలాసవ్థకు చేరుకోవటంతో మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో 'ఉత్తరాల ఉద్యమం' చేపట్టారు. సీఎంరేవంత్ రెడ్డి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులను కలిసి వేడుకున్నప్పటికీ ఎవరూ స్పందించకపోవడంతో 'ఉత్తరాల ఉద్యమం' చేపట్టారు. ఫలితాలు రాకపోవటంతో విద్యాలయ విద్యార్థినీ విద్యార్థులు రంగంలోకి దిగారు. పట్టణంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ ఉత్తరాలను అందిస్తూ మా విద్యాలయాన్ని రక్షించేందుకు మీ వంతు సహకారం అందించాలని కోరుతున్నారు. విద్యాలయ పరిరక్షణకు ఘట్ కేసర్ పట్టణంతో పాటు శివారు ప్రాంతాల ప్రజలు ప్రభుత్వం పై పోరాటానికి కదిలి రావాలని కోరారు. అనంతరం సారి శ్రీనివాస్ గౌడ్, శివరాత్రి సురేష్, కుమార్, అభిలాష్, ప్రశాంత్, విద్యార్థినీ విద్యార్థులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలకు ఉత్తరాలను పోస్టు చేశారు.

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

మచ్చబొల్లారం డివిజన్ లక్ష్మమ్మ ఎంక్లేవ్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మిచెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మర్రి

మల్కాజిగిరి,మే5: సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. సోమవారం మచ్చబొ ల్లారం డివిజన్ లక్ష్మమ్మ ఎన్‌క్లేవ్‌లో రూ.50లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంతలు పడిన రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి సీసీ రోడ్డు పనులు చేపడుతున్నమ న్నారు.సర్కిల్ పరిధిలోని అన్ని రోడ్లను అధికారులతో సర్వే చేయించి అవసరమైన కాలనీల్లో వెంటనే సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, శోభన్, లక్ష్మణ్ యాదవ్, పవన్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, అరవింద్, సూర్య, సురేష్ ,కాలనీవాసులు పాల్గొన్నారు.

పేదలకు వరం కల్యాణలక్ష్మి

నేరేడ్‌మెట్: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదలకు వరం అని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మల్కాజిగిరి తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 60మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను ఆయన అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సీతారం, డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి, ఆర్ఐ, రెవెన్యూ సిబ్బంది, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పరశురాంరెడ్డి, అంజయ్య, హన్మంతరావు, అమీనొద్దీన్, మురుగేష్, శివకుమార్, భాగ్యానంద్, సతీష్, నర్సింగ్, వీరేష్, నాయకులు మహిళలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై అధికారులు స్పందించాలి

కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో సమస్యలు పరిష్కరించాలని దండంపెట్టి డీఆర్ఓ హరిప్రియను వేడుకుంటున్న ఓ మహిళ

మేడ్చల్ కలెక్టరేట్, మే 5: ప్రజా సమస్యలపై అధికారులు స్పందించి వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి 91 ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ శాఖల్లో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణిలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందించి వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాప్రా: సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి రెండు ఫిర్యాదులు అందినట్లు సర్కిల్ అధికారులు తెలిపారు. టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ విభాగాలకు సంబంధించిన ఈ ఫిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ డీ.జగన్ అధికారులను ఆదేశించారు.ఏఎస్ రావు నగర్ డివిజన్ జమ్మిగడ్డ జైజవాన్ కాలనీలో 10 కమర్షియల్ షట్టర్లను జీహెచ్ఎంసీ స్వాధీనం చేసుకోవాలని కోరుతూ జిల్లా సమాచార హక్కు సాధన సమితి ప్రతినిధి గగన్‌కుమార్ ఫిర్యాదు చేశారు.

మేడ్చల్ కలెక్టరేట్: రాంపల్లి దాయర గ్రామంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నాడని గ్రామస్తులు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామంలోని సర్వే నంబర్ 618లో ఉన్న 20 ఎకరాల 26 గుంటల భూమిని గ్రామానికి చెందిన కంసాని సుధాకర్ రెడ్డి అక్రమంగా ఆక్రమించుకొని హద్దు రాళ్లను ఏర్పాటు చేశాడని కలెక్టర్‌కు వివరించారు. ప్రభుత్వ భూమిని కాపాడి, కబ్జా చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఎంఎస్ఎంఈ కృషి

చర్లపల్లి, మే 5 : ఔత్సహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఎంఎస్ఎంఈ కృషి చేస్తుందని రాష్ట్ర కమిషనరేట్ ఆఫ్ ఇండస్ట్రీస్ జాయింట్ డైరక్టర్ కె.మధుకర్ బాబు పేర్కొన్నారు. చర్లపల్లి పారిశ్రామిక వాడ ఫేజ్2లోని పారిశ్రామికవేత్తల భవనంలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్, డిజైన్(సీఐటీడీ)ఆధ్వర్యంలో ఔత్సహిక పారిశ్రామికవేత్తలకు ఎంఎస్ఎంఈ, ఆర్ఏఎంపీలతో కలిసి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామికవాడలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఎంఎస్ఎంఈ కృషి చేస్తుందన్నారు. అనంతరం సీఐటీడీ ప్రిన్సిపాల్ డైరక్టర్ డాక్టర్ టి.విజయ్ కృష్ణా కాంత్, ఆర్ఏఎంపీ జీటీ భారత్ ఎల్ఎల్‌పీ అసోసియెట్ డైరక్టర్ మహ్మద్ జైదీ, చర్లపల్లి పారిశ్రామికవాడ ఐలా చైర్మన్ రోషిరెడ్డి, చర్లపల్లి సీఐఏ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, కుషాయిగూడ సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల యజమానుల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు యాదయ్య, విద్యసాగర్, దళిత ఇండస్ట్రీయల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాబురావులు ప్రసగించారు. అనంతరం సీఐటీడీ డిప్యూటీ డైరక్టర్ సనాత్ కుమార్, ఎంఎస్ఎంఈ గ్రీన్ ప్రాజెక్ట్ మేనేజర్ చరణ్‌లు పవర్ ప్రాజెక్ట్ ద్వార పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు సురేశ్‌కుమార్, వివిధ పారిశ్రామికవాడలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఔత్సహిక పారిశ్రామికవేత్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కమిషనరేట్ ఆఫ్ ఇండస్ట్రీస్ జాయింట్ డైరెక్టర్ కె.మధుకర్ బాబు, సీఐటీడీ అధికారులు ఐలా చైర్మన్ రోషిరెడ్డి, సీఐఏ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

భూభారతితో భూసమస్యలకు పరిష్కారం

- ధర్మారం, నర్సంపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు
- హాజరైన కలెక్టర్, అధికారులు, రైతులు

నర్సంపల్లిలో జరిగిన రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్

కీసర, మే 5: ఈ భూభారతి చట్టంతో భూ సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తామని కలెక్టర్ గౌతమ్ హామీ ఇచ్చారు. సోమవారం భూభారతి చట్టం పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా దమ్మాయిగూడ మున్సిపాలిటీ కీసర మండలంలోని ధర్మారం, నర్సంపల్లి గ్రామాల్లో సోమవారం రెవెన్యూ సదస్సులను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కలెక్టర్ గౌతమ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ నర్సంపల్లి, ధర్మారం గ్రామాల్లో రైతుల నుంచి భూ ఫిర్యాదులను స్వీకరించారు. నర్సంపల్లి, ధర్మారం గ్రామాల్లోని పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను ఆయా గ్రామాల రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీలింగ్ భూమి సమస్యలు, సాదా బైనామా వంటి సమస్యలకు సంబంధించి దరఖాస్తులను వేర్వేరుగా పెట్టాలన్నారు. ఆన్‌లైన్ ఎన్ని దరఖాస్తులో వచ్చాయి, ప్రజావాణిలో ఎన్ని వచ్చాయి, ప్రొహిబిటెడ్ ల్యాండ్‌లకు సంబంధించిన ఫిర్యాదులను వేరు చేయాలనిసూచించారు.పాసుపుస్తకాలు, పోజిషన్ ల్యాండ్స్‌లకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి స్వయంగా ఆర్డీవో సమక్షంలో నోటీసులు ఇచ్చి వారం రోజుల్లోనే సమస్యలను పరిష్కరించాలని సూచించారు. నర్సంపల్లి గ్రామంలో సర్వనెంబర్ 26, 27 లో సీలింగ్ ల్యాండ్‌ల కు పట్టాలు ఇచ్చారని, సుమారు 27 ఎకరాల భూమిని నగరానికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి పట్టాపాసు పుస్తకాలు తెచ్చుకున్నాడని పలువురు రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. చెరువుల్లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి, తహసీలార్ అశోక్‌కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పనులు సత్వరం పూర్తి చేయండి

మంజూరు పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

ఉప్పల్ మే 5 : మంజూరు చేసిన పనులను వెంటనే ప్రారంభించేలా చూడాలని కోరుతూ జలమండలి జీఎం సంతోష్ ను సోమవారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌తో కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్‌లో భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి జరుగుతున్న ఆలస్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని కోరారు. మంజూరైన పనుల వివరాల ప్రతిని అందజేశారు.

'అనురాగ్' ప్రొఫెసర్ మృతి

పోచారం,మే5: పోచారం మున్సిపాలిటీ అనురాగ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె.రామారెడ్డి (83) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. రెండు నెలల క్రితం అనారోగ్యానికి గురై ఆయన ఇక్కడి నీలిమా దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఉన్నటుండి సోమవారం ఉదయం తుదిశ్వాస వదిలారు.ఆయనకు ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని సంస్కృతి టౌన్‌షిప్‌లో నివాసం ఉంటున్నాడు. అనురాగ్ యూనివర్సిటీకి రామారెడ్డి ఆయన ట్రస్టీగా కొనసాగారు.

సంతాపం తెలిపిన ఎమ్మెల్యే పల్లా

ప్రొఫెసర్ రామారెడ్డి మృతి విషయం తెలుసుకున్న జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆయన నివాసం ఉంటున్న సంస్కృతి టౌన్‌షిప్‌కు వెళ్ళి నివాళులర్పించి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. ఆయన వెంట పోచారం మాజీ చైర్మన్ బి. కొండల్‌రెడ్డి, సంస్కృతి టౌన్ షిప్ మాజీ కౌన్సిలర్ బి.హరిప్రసాద్‌రావు,అనురాగ్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు,అధ్యాపకులు,ఫ్యాకల్టీలు,సిబ్బంది రామారెడ్డికి నివాళులర్పించారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

కాప్రా, మే 5: కాప్రా రెవెన్యూమండలం పరిధిలోని సర్వేనంబర్ 199/1లో ఆదర్శనగర్ పక్కన కొంతమంది ఖాళీస్థలాల్లో అక్రమంగా నిర్మించిన గదులు, ఇతర నిర్మాణాలను రెవెన్యూ అధికారులు, సిబ్బంది జేసీబీతో సోమవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా కాప్రా తహసీల్దార్ సుచరిత మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల్లో అక్రమనిర్మాణాలు చేపడితే సహించేది లేదని నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తామని తహసీల్దార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు శిక్షణ

మేడ్చల్, మే 5: జిల్లాలోని నిరుద్యోగ యువతీయువకులకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ఉపాధి శిక్షణ ఇవ్వనున్నట్టు ఉపాధి కల్పన అధికారి రాధికా ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల ఎంపికకు ఈనెల 8వ తేదీన ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మేళా నిర్వహిస్తున్నా మన్నారు. ఇంటర్ లేదా తత్సమాన తరగతిలో ఉత్తీర్ణత సాధించి, 18 ఏండ్లు, అంతకంటే ఎక్కువ ఉన్న వారు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. 15 నెలల శిక్షణ, 3 నెలల ప్రాజెక్టు ఆధారిత ఇంటర్నిషిప్ ఉంటుం దన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామని తెలిపారు. https//act.edunetworld.com లో ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు act<bha>@ </bha>edunetfoundation.org లేదా 8328182836, 939071199 నంబరులో సంప్రదించాలన్నారు. కాగా ఎంప్లాయిమెంట్ కార్డు కోసం www. employement. telan gan. gov.in website లో రిజిస్టర్ చేసుకోవాలని, వివరాలకు 73 86809 422, 9888485024 నంబర్లలో సప్రదించాలని ఆమె సూచించారు.

విద్యార్థులకు సత్కారం

ఉప్పల్, మే 5 : పదో తరగతి పరీక్షలో ప్రతిభ చాటిన చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను, ఉపాధ్యాయులను సోమవారం పూర్వ విద్యార్థి తెలంగాణ సంపత్ సత్కరించారు. ఉత్తీర్ణత సాధించిన చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బి.అక్షయ-540, ఎస్.సౌమ్య-493, బి. ప్రవీణ్ - 485, ఎం.పూజిత -482, సాయి -481లను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంజి రెడ్డి , సునీల్ నాయక్, నవీన్ యాదవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగ్గురు అదృశ్యం

ప్రియదర్శిని (ఫైల్)

మల్లేష్ (ఫైల్)

ఖైరూన్ (ఫైల్)

నేరేడ్‌మెట్, మే 5: యువతి అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్టేషన్ సీఐ సందీప్‌కుమార్ కథనం ప్రకారం.. జేజేనగర్‌కు చెందిన ప్రియదర్శిని (23) ప్రైవేటు ఉద్యోగం చేస్తుంది.

కుటుంబంలో చిన్న చిన్న గొడవలు జరిగేవి. మనస్తాపం చెంది ఈనెల 4న ఇంటి నుంచి బయటికి వెళ్లి ఈరోజు వరకు తిరిగి రాలేదు. ఆమె కోసం వెతికినా ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని విచారిస్తామని తెలిపారు.

నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భరణి కాలనీలో నివాసం ఉంటున్న మల్లేష్ (40) వృత్తి వాచ్‌మెన్‌గా పని చేస్తుంటాడు. మద్యానికి బానిసై కొన్ని రోజులుగా ఎలాంటి పనిచేయకుండా తిరుగుతున్నాడు. దీంతో భార్యాభర్తలు గొడవ పడి భర్త ఇంట్లోనుంచి బయటికి వెళ్లాడు. ఈ రోజు వరకు తిరిగి ఇంటికి చేరుకోలేదు. ఆయన కోసం వెతికినా ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు పోలీ సులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తామని తెలిపారు.

నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయకనగర్‌లో నివాసం ఉంటున్న ఖైరూన్ (22) చైనాబజార్‌లో సేల్స్‌మెన్‌గా పనిచేస్తుంది. ఈనెల 2న ఇంటినుంచి బయటకు వెళ్లింది. తల్లి నిద్ర నుంచి లేచి చూస్తే కూతురు కనిపించలేదు. అంతటా వెతికినా ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారిస్తామని తెలిపారు.

ఆకట్టుకున్న 'జారుడు మెట్లు' నాటిక ప్రదర్శన

**మల్లాపూర్, మే 5 :